# చిట్టి కథ

- జెన్



## బద్ధకిస్టు

అవును..
నువ్వు
ఓటేయక
పోయినా
ఎవరో ఒకరు
గెలుస్తారు.
కానీ, నువ్వు
మాత్రం ఓడిపోతావు.

## ఒక్క చాన్స్



'మాకూ ఒక్క అవకాశం
ఇవ్వండి.. ప్లీజ్!'
బతిమాలుతున్నాడు
ఓ రాజకీయ నాయకుడు.
ఒక్క చుక్క విషమైనా
ప్రాణాంతకమేనని
ప్రజలకు తెలుసు.

## పెద్దోడు!



పెద్ద కొడుకులు..
పొట్ట చించుకుని
పుట్టరు.
ప్రజల్లోంచి పెల్లుబికి
వస్తారు.



## హెచ్చరిక

ఓటేయని
చేయి..
చచ్చుబడినట్టే.
ప్రశ్నించని
నోరు..
మూతబడినట్టే.
ఇంకో ఐదేండ్లు!

## దే..వు..డా!

పునాదుల్లోని
రక్తపు మరకలు చూసి..
దేవుడు వెనుదిరిగి
పోయాడు.
ఆ గుడి..
కేవలం మ్యూజియం!

